# వివశుడు



ఆదివిష్ణు

['వివశుడు' మొదటిభాగం పోయినవారం ప్రచురించాము. శ్రీ ఆదివిష్ణు వ్రాసిన రెండవ భాగము ఈ సంచికలో ప్రచురిస్తున్నాము.]

---

"చాలా థాంక్సండీ. రూం దొరక్క యిన్నాళ్ళూ నానా యిబ్బందీ పడ్డాను. కలిసిన మరుక్షణంలోనే ప్రసాదం బెజవాడ పరుగెత్తాడు. వాడు మినహా యీ మహాపట్నంలో నాకెవరూ తెలిస్వావరు. రెండు రోజుల క్రితం మీరెవ్వరో, నె నెవర్నో—అలాంటి మీరు యీ మాత్రం సాయం చెయ్యకపోతే చాలా యిబ్బంది పడి పొయేవాడ్ని." పెట్టె బేడాతో రూంలోకి అడుగు పెట్టిన మధుమూర్తి సరస్వతితో అన్నాడు.

ఆమె నవ్వేసింది! ఆరడుగుల మధుమూర్తి నిలువునా నీళ్ళు కారి పోయాడు.

"నే చేసిన ఈ అల్పసాయానికి తెగపొగిడి పారేస్తున్నారు. తోటి మనిషి కింత సాయపడ్డం మన కర్తవ్యం కదా! ఏవంటారు ...."

మధు మూర్తి ఏమీ అనలేదు గుడ్లప్పగించి చూట్టం మినహా.

"ఇంటావిడ చాలా మంచి మనిషి! పేరుకు తగ్గట్టు అన్నపూర్ణ నిజంగా. అన్నింటికీ చేదోడు వాదోడుగా వుంటుంది. మన కేది కావలిస్తే అది క్షణాల్లో అమర్చి పెడుతుంది." మౌనాన్ని దూరంగా నెట్టి అన్నది సరస్వతి.

"మీరు చెప్పారని కాదుగాని — ఇక్కడి వాతావరణం నన్ను బాగా ఆకర్షించింది. ఇంత మంచిమనుషుల మధ్య చోటు చేసుకోవడం నిజంగా నా అదృష్టం." అతను తెచ్చిన సామానులు సర్దుతూ అన్నాడు.

మళ్ళీ నవ్వింది సరస్వతి. ఉలిక్కి పడ్డాడు మధుమూర్తి.

"మీకు నవ్వటం చేతనౌనే."

"మీ పొగడ్తలు వింటూంటే — "

"ఇదేమిటండీ! ఉన్న మాటంటే పొగడ్తంటారు. నన్ను బెదరగొట్టేస్తున్నారే! నిజం ఆలోచించండి .... ఆ ప్రసాదం నన్నిలా వదిలేసి బెజవాడ పరుగెత్తాడుకదా .... నన్నెవరు ఆదరిస్తారని వాడి ఉద్దేశ్యం?"

"అల్లాగాండి. హైదరాబాద్‌లో వున్నవాళ్ళు మనుషులే సుమాండి."

"ఉత్త మనుషులే కాదు — మంచి మనుషులనండి. బావుంటుంది."

"సర్లెండి. మీకెలా తోస్తే అలా అనుకోండి. బాత్‌రూమ్ అదిగో ఆపక్కనే వుంది. స్నానం చేసిరండి. ఈలోగా కాఫీ కాస్తాను. తర్వాగా తెమలండి మరి."

సరస్వతి గబగబా మాటాడేసింది. మౌనంగా వున్న మధుమూర్తిని చూచి నవ్వుకుంటూ తన వాటాలోకి వెళ్ళిపోయింది.

మధుమూర్తి స్నానం ముగించుకు వచ్చాడు. సరస్వతి కాఫీ తీసు కొచ్చింది. కాఫీ తీసుకున్నాడు.

(43-వ పేజీ చూడండి)

తాగాడు. తిరిగి ఖాళీకప్పు ఆమెకిచ్చాడు. ఆమె అడిగింది

"కాఫీ ఎలా వుందండి ?"

" .. .. .."

"మిమ్మల్నే."

"ఊ .. ఏమని చెప్పమంటారు. ఏంచెప్పినా నవ్వేస్తారేమోనని నాభయం."

"భలే .. మొత్తానికి కథకులని పించుకున్నారు.

"అంటే మీ ఉద్దేశ్యం ? ఇలా మీ ముందు మాటాడ నోచుకోలేని దురదృష్టవంతు లంతా కథకులలేనా ?"

"అంతే కాదు మంచి చమత్కారులు గూడా!"

"మీ మాటల్తో నన్ను ఓడించి పారేస్తున్నా రేవిటి ?"

"అంత తేలిగ్గా ఓడిపోయేవారయితే ఇన్ని పుస్తకా లెలా వ్రాయగలుగుతారు ?"

"లేని పోనివన్నీ ఊహించి వ్రాస్తే వాడిహ ఫుటి కుడేనా ?"

"ఏమో మరి నేనలాగే అనుకున్నా నిన్నాళ్లూ."

"అది మీపొరపాటు. నన్నేం చెయ్యమంటారు?"

"మీరేం చెయ్యనక్కర్లేదు. మీరు బొత్తిగా ఏమీ తెలియని అమాయకులనే భావిస్తానికనుంచి సరేనా ?" అని తన వాటాలోకి వెళ్లబోతూ గుమ్మందగ్గిర ఆగిపోయింది. ఇంతకు ముందున్న చలాకీతనం ఈ ఒక్క క్షణంలోనే మాయ మయ్యింది కాబోలు—

"క్షమించండి. మీదగ్గిర ఎక్కువ చనువు తీసుకున్నానేమో ! మనకు పరిచయమైన క్షణం ఎలాంటిదోగాని మీతో చనువుగా వుండా లనే అనిపిస్తుంది నాకు. అందునా మీ రచనలు చదివిన నేను మిమ్మల్నింతకు ముందునుంచే అభి మానిస్తున్నాను. నా ప్రవర్తన మీమనసుని నొప్పిస్తే క్షంతవ్యు రాలిని." అంది.

"భలే వారేనే ! ఏం తప్పు చేశారని క్షమిం చడం. మీమాదిరి సరదాగా మాటాడేవారంటే నాకెంతో యిష్టం. కొంపదీసి రేపట్నుంచి మారి పోయారుగనుక ! బోరుకొట్టి ఛస్తాను."

"నాకు ట్యూషన్‌కి టయిమయ్యింది. సాయం త్రం తీరుబడిగా మాట్లాడుకోవచ్చు. వస్తానండి మరి" అంటూ ఆమె వెళ్లి పోయింది.

ఆమె వెళ్లిన వైపే కళ్లప్పగించి చూస్తున్నాడు మధుమూర్తి !

ఏవిటీ వింతప్రవర్తన? మాటాడిన కాసేపు ఎంతోసరదాగా మాటాడి చివర్ని క్షమించండని అనేసిందేవిటి ?

తనీవూరు వచ్చే ముందు అనుకున్నాడు—ఒక్క ప్రసాదరావు తప్ప మరెవ్వరూ తనతో కలిసీ మెలిసీ వుండరనీ, ఏది మాటాడుకున్నా అత నొక్కడితోనే ననీను. ఇలాంటి సరస్వతితో తన పరిచయాన్ని ఊహించుకోలేదు తను.

మధుమూర్తి చాలా సంతోషించాడు. సరస్వతికి తనపైన వున్న స్నేహం మాసిపోగూడదని మన సారా దైవాన్ని ప్రార్థించాడు.

తర్వాత తను తెచ్చుకున్న కొద్దిసామానూ చక్కగా అలంకరించుకోడంలో మునిగి పోయాడు.

* * *

# వివశుడు

(18-వ పేజీ తరువాయి)

వారంరోజులు ఏడుక్షణాల్లా గడిచి పోయాయి! ప్రతిరోజూ మధుమూర్తిని సరస్వతి స్నేహానికి దగ్గరచేస్తూవచ్చింది.

ప్రసాదరావు బెజవాడ నుంచి తిరిగి రాలే దింకా. గడిచిన యీవారం రోజుల్లోనూసరస్వతితో సాయంసమయాంల్లో లోకాభి రామాయణం తిరగేస్తూండేవాడు. ఆమెకు తనపైనా, తనకథల పైనా వున్న సదభిప్రాయాలకు మురిసిపోయాడు.

తరచిచూడగా సరస్వతి తనకు ఆత్మబంధువులా అవుపిస్తోంది. ఆమె ప్రతిమాటా తూచితూచి విలువగట్టినట్టు మాట్లాడ్తుంది జీవితంగురించి బాగా తెలిసినమనిషి సరస్వతి. వైవిధ్యంతో తను చేసే ప్రతిరచనా ఆమె మాట్లాడే "రెండుమాటల్తో" పోటీచెయ్యలేదని గమనించాడు. ఆమె ఏది చెప్పినా, ఒక మహత్తరసత్యంగా వుంటుంది. ఆమెతో ఇంకా కొన్నాళ్లపాటు సాంగత్యంచేస్తే

సరికొత్త

శీర్షిక

63వ పేజీలో

అందరికీ దూరమయిన ఒక విశిష్టస్థానాన్ని అవ లీలగా సంపాయించుకోవచ్చని ఊహించాడు.

గుమ్మం దగ్గర చప్పుడయింది. ఆలోచనల్లోంచి తేరుకుని తలెత్తి చూశాడు. అన్నపూర్ణగారు నవ్వుతూ నిలబడి వున్నారు.

"రండి" అని లోనికి ఆహ్వానించాడు

ఆమె తీసుకొచ్చిన ఫలహారం అతని ముందుం చింది.

"ఏ విటండీ ఇదంతా."

"ఫర్వాలేదు తీసుకోబాబు."

"ఇవన్నీనా ?"

"ఆ .. అన్నీను. వంటరివాడవు ఏవన్నా తినాలని వున్నా చేసిపెట్టేందుకు ఎవరైనా వుండాలిగా మరి.'

అతను సిగ్గుతో తల వంచుకున్నాడు.

"ఈ అన్నపూర్ణ మీ అమ్మతో సమానంబాబు నామాట విని త్వరగా పెళ్లిచేసుకో అనాడు కావ లన్నా నావంటకం నీకు రుచిచూపించను. సరేనా ?" అని ముసిముసిగా నవ్వింది

అతను మరింత సిగ్గు పడ్డాడు.

"ఆ...అదిసరేగాని సరస్వతింకా రాలేదా బాబు?"

"ఏమోనండి."

ఆమె వెళ్లబోతూ తనలో తను అనుకున్నట్టుగా అంది .—

"సరస్వతి మంచిపిల్ల బాబు."

మధుబాబు ఆశ్చర్యపోయాడు !

ఏవి టీమె ఉద్దేశ్యం ? సరస్వతిప్రసక్తి ఇప్పు డెందుకు తీసుకురావాలి ? తనగురించీ, సరస్వతి గురించీ, ఈవి డేమి అనుకుంటుంది ? తనకు పెళ్లిగాలేదు. సరస్వతి వయస్సులోవున్న ఆడపిల్ల. ఇద్దరూ కలిసి తిరగడం చూచిన అన్నపూర్ణగారు మరోవిధంగా భావించి వుండవచ్చు. అదే'విధం'?

సరస్వతి తనని ప్రేమిస్తోంది? ప్రేమిస్తూందా నిజంగా ? — ఏమో.

తను సరస్వతిని ప్రేమిస్తున్నాడు ? నిజమేనా ఎందుకు ప్రేమించి వుండకూడదు. అవును. తను సరస్వతిని ప్రేమిస్తున్నమాట వాస్తవమే. ఇది ప్రేమకాదు కేవలం స్నేహం, అభిమానమూ అంటే అది నిజంకానిదే అవుతుంది. కాబట్టి తను ఆమెను ప్రేమించినమాట నిజం. మరి సరస్వతి విషయం ? ఆమెకూడా తనని ప్రేమిస్తూందా? బహుశా ప్రేమించి వుండవచ్చు. 'ప్రేమనే'అర్థం కాని మరోభావం ఆమె కేదైనా వుంటే—తను ప్రేమిస్తున్నట్టు చెప్పేస్తే అప్పుడిహ సమస్యంటూ ఏమీ ఉండదు. తను ఆమెను ప్రేమిస్తున్నానని చెప్పాలి

మధుమూర్తి లేచాడు. అటూ ఇటూ రెండు మూడుసార్లు తిరిగాడు. మళ్లీ కూర్చునాడు. సిగరెట్టు ముట్టించాడు. గట్టిగా నాలుగు దమ్ములు పీల్చాడు. తను ప్రేమిస్తున్నానని సరస్వతికి చెప్పాలి.

సరస్వతి ఏమనుకుంటుందో ? తన నేవిధంగా అర్థంచేసుకుంటుందో. ఒకవేళ ఆమెకు అతని యందు మరో అభిప్రాయం వుంటే ?

ఏది ఏమైనాసరేసరస్వతి తనక్కావాలి. తనకి కాని సరస్వతి ఏమనుకున్నా, ఎంత ఈసడించు డించుకున్నా ఫర్వాలేదు. సరస్వతే కావాలి. సరస్వతే..

అతని బుర్ర వేడెక్కింది. బరువుగా మంచం మీద వాలిపోయాడు వద్దనుకున్నకొద్దీ అతనిలో సంచలనం కలుగుతూనే వుంది.

సరస్వతిలాటి అర్ధాంగి దొరకడం నిజంగా ఒక వరం ! ఆమె తనభార్యగా వప్పుకుంటే తనకీ లోకంలో లేనిదంటూ ఏమీ వుండదు. అన్నింటినీ జయించినవాడవుతాడు.

మధుమూర్తి లేచాడు. వరండాలోకి వచ్చాడు. సరస్వతి ఇంకా రాలేదట్టుంది—ఆమెగదికి తాళం వేసివుంది. వరండాలోనే పచార్లు చేశాడు. కాలు కాలిన పిల్లిలా తిరిగాడు

ఇంతలో సరస్వతి రానే వచ్చింది. తన గది తలుపుతీసి లోనికి వెళ్లిపోయింది. మధుమూర్తి నిశ్చేష్టుడయ్యాడు. ! రోజూ తనను చూడగానే నవ్వుతూ పలుకరించే సరస్వతి ఈనా డింత ముభావంగా వెళ్లిపోవడంలో గల భావం అతనికి అర్థంకాలేదు. తనూ ఆమెగదివైపు వెళ్లాడు. గుమ్మందగ్గర ఆగిపోయి ఆమెను చూచాడు.

కుర్చీలో కూర్చుని కిటికీగుండా ఎటో చూస్తూంది సరస్వతి. ఆమెముఖంలో ఏదో అర్థం కాని బాధ ప్రస్ఫుటమవుతుంది.

మంచి పుస్తకాలు

జీవిత రహస్యాలు - మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు - రూ 3-50

యువతి - స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు, రూ 3-50

సంతానము - గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు ... రూ 3 50

అమ్మక రహస్యాలు - వ్యాపారంలో లక్షలు సంపాదించే అనేక కొత్తదారులు రూ 6-00

ఉద్యోగదర్శిని - మనదేశంలోని అన్నిరకాల ఉద్యోగాలు, అర్హతలు, పొందే మార్గాలు రూ 5 00

ఆత్మజ్ఞానము - శరీరానంతరం ఆత్మను గురించిన నవీన శాస్త్ర పరిశోధనలు రూ 2-50

పోష్టు ఖర్చులుచితం క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి పి పోస్టుద్వారా మీయింటికి పంపబడును

దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర



ఐటెక్స్




(కాటుక)

శాస్త్రీయంగా తయారైనది

అరవింద్

బిందీ

కుంకుమ చాదు

6 ఆకర్షణీయమైన రంగులలో లభించుచున్నవి.

అరవింద్ లేబరేటరీస్

పి బి 1415, మద్రాసు-17

తెలంగాణా జిల్లాలకూ హైదరాబాదుకూ మినహా ఆంధ్రప్రదేశ్‌కు ఏజెంట్లు.

ప్రగతి ఏజెన్సీస్,

పులిపాటివారి వీధి, విజయవాడ-1.



వైబ్రో




సర్వ గర్భాశయ వ్యాధులను పోగొట్టి, ఆరోగ్యమును సంతానమును కలుగజేయును. అన్నిచోట్ల దొరకును. సీసా 2-8-0

కృష్ణా లేబరేటరీస్ బెజవాడ


# విపశ్యమ

రెండు నిమిషాలు వాళ్లిద్దరిమధ్యా నిశ్శబ్దం నిలిచింది! అతనే మాట్లాడించాడు.

"ఇంత లేటుగా వచ్చారేవిటండీ ?"

ఆమె దిగ్గున లేచింది. ఎంత దాచుకోటానికి ప్రయత్నించినా ఆమె ముఖంలోని కొత్తదనం కనుపిస్తూనేవుంది జవాబుగా—

"టైపు చెయ్యాల్సిన కాగితాలు చాలా వచ్చాయి" అంది.

"మీకోసం చాలాసేపట్నుంచీ చూస్తున్నా ఇందాక అన్నపూర్ణమ్మగారుకూడా మీకోసంఅడిగారు"

".. . . .."

"అయినా మీ రివ్వాళ అదోలా వున్నారు వంట్లో బావుండలేదా ?"

"అనారోగ్యం నన్ను చూస్తూనే జడుసుకుంటుంది."

"మరి —"

"మనసెందుకో బాగోలేదు."

"ఓ సంతే గదా. ముఖం కడుక్కుని రండి. అలా తిరిగొద్దాం కాస్త రిలాక్సవ్వచ్చు"

"క్షమించాలి. ఇవ్వాళ నే నెక్కడికీ రాదల్చుకోలేదు" ంగా

"అదేవిటండోయ్! కొత్తగా మాట్లాడుతున్నారు." అతను ఆశ్చర్యపోతూ అడిగాడు ఆమె పేలవంగా నవ్వి పూరుకుంది

"మనం చేసే ఉద్యోగాలే యింత. అంతూపొంతూ లేనిపని, చాలీచాలని జీతం ఈ రెంటి మధ్య నలిగిపోతాం. అంతమాత్రానికే మనసు బాగోలేదంటూ కూర్చుని విచారించడం నాకు నచ్చదు సరస్వతిగారు."

"కేవలం నే చేసే ఉద్యోగంగురించే వర్రీ అవడం లేదు నేను."

"మరి ?" ఇంకా ఆశ్చర్యపోతూ అడిగాడు.

"మనమంతా మనుషులమే నయినా అభిరుచులు మాత్రం తలకో విధంగా వుంటాయ్ కొందరి ప్రవర్తన మనల్ని బాధిస్తూంటాయ్ ఒక్కోసారి"

"మీరు చెప్పేది అర్థం కాలేదు"

"వినాలని కుతూహలంగా వుంటే చెప్తాను.'

"చెప్పండి"

"నాకు ఎదుటివ్యక్తులపై సదభిప్రాయం ఎప్పుడూ వుంటుంది. నాగురించి వాళ్లకీ అదే అభిప్రాయం వుంటుందనుకుంటే అంతకంటేపొరపాటు మరొకటి లేదు నాకీవిషయం బాగా తెలుసు ఇంత తెలిసిన నాకు వాళ్ల ప్రవర్తన ఒక్కొక్కప్పుడు బాధ కలిగిస్తుంది మరొకప్పుడు విపరీతమైన జాలికలుగు తుంది దీన్నే మంటారు ?"

మధుమూర్తి జవాబివ్వలేదు. ఆమె చెప్పబోయేది తనగురించే కాబోలని భయపడ్తున్నాడతను

మళ్లీ ఆమె చెప్పడం ప్రారంభించింది

"మొన్న మా ఆఫీసులో ఒకతను మనల్నిద్దర్ని పబ్లిక్ గార్డెన్లో చూశాడు. సంస్కారం అందరి సొత్తూకాదు మధుమూర్తిగారు! —అతను మనల గురించి కొంతఊహించాడు, కొంత కల్పించు కున్నాడు. కథలా తంయారయింది. ఆ కథని ఆఫీసులో ప్రచారం చేశాడు. అప్పటికిగాని అతనికి తృప్తికలుగలేదు కాబోలు. ప్రతివాడూ నన్నేదో వింత జంతువుని చూచినట్టు చూస్తున్నాడు. ఈ మార్పుకి కారణం నేనెప్పుడో గ్రహించాను ఇవ్వాళ మాత్రం అతని కథ నాచెవుల వరకూ వచ్చింది కాంటీన్లో కాఫీ త్రాగుతూంటే ఎవడో ఎదో ప్రేలాడు. ఇలా జరుగు తుందని తెలిసినా ఎందుకనో మనసుని ఊరడించుకోలేకపోతున్నాను" ఆమె అతని వైపు తిరిగి మాటలాపివేసింది.

మధుమూర్తి గాలి పీల్చుకున్నాడు

"ఇవ్వాళ మీతోపాటు కలిసి తిరగటానికి రానందుకు క్షమించండి. రోజూ ఇలా చేస్తానని మీరనుకోవద్దు. నాగురించి నాకు బాగా తెలుసు. ఆఫీసు వాతావరణంనుంచి బయటపడగానే— కాసేపు కబుర్లు చెప్పుకోటానికి మీలాటినేస్తం నాకెప్పుడూ కావాలి" ఆమె అభిప్రాయాన్ని చెప్పుకుంది.

"సరే మీ యిష్టం, వస్తానండి" అంటూ అతను వెళ్లిపోయాడు.

సరస్వతి తలుపు గడియపెట్టింది పడకమీద మేను వాల్చింది గట్టిగా కళ్ళుమూసుకుంది.

వయస్సులో వున్న ఆడది పరాయిమగాడితో కలిసి తిరగడం చూచి అనుమానించారంటే దాన్లో ఆశ్చర్య మేమీ లేదు అలా అనుమానించకుండా వుండటానికి కావలసిన విశాలదృక్పథం ఏ కొద్ది మందికో తప్ప అందరికీ వుండదు.

అయినా మధుమూర్తితో తను తిరగవలసిన అవసరమేముంది గనుక ? అతనెవరు ? తనెవరు ? అతనికీ ఆమెకూ గల సమ్మంధ మేమిటి ?

—ఇవన్నీ ఆలోచిస్తుంది లోకం !

సరస్వతి కివన్నీ అనవసరం సూర్యారావుగారి కుటుంబం, ప్రసాదరావు, మధుమూర్తి— స్నేహితులైనా, బంధువులైనా వాళ్లే, తనతో పాటు మనసు విప్పుకుని మాటాడే వ్యక్తులూ వీళ్లే! వాళ్లెటువంటి వాళ్లో తనకనవసరం. తనక్కావలసింది— తీరికసమయాల్లో వాళ్లతో పాటు యిష్టాగోష్టి, ఆవిధంగా మనసుకొంత విశ్రాంతిను.

నిజంగా సరస్వతివాళ్లనుంచి ఇదే కోరుకుంటుందా ?

వాళ్ళూ సరస్వతి నుంచి ఇదే కోరుకుంటున్నారా ?

ఈ రెండో ప్రశ్న సరస్వతిని నిలబెట్టి అడిగినట్టయింది దీనికి సరైన జవాబు చెప్పుకోటానికి ఒకపట్టాన కుదరలేదు

తన్నుంచి వీళ్లంతా ఏమి ఆశిస్తున్నారు?— ఇదే ప్రశ్న లోకం అడిగితే తనేం చెప్పుకుంటుంది?

దాదాపు వీళ్లెవరికీ తన గురించి ఏమీ తెలియదు. తనెవరు? ఏ పరిస్థితుల్లో వీళ్లందరిమధ్యా తిరుగుతుంది? ఇవన్నీ తెలుసుకున్నారా? లేదు. తమంటే అందరూ ప్రాణాలు పెడ్తున్నారు.

కాని .

తన గురించి తెలిస్తే? ఆనాడూ ఇదే అభిమానాన్ని చూపుకుంటారా?

ఆనాడూ తన కిదే స్థానం వాళ్లందరిమధ్యా దొరుకుతుందా?

ఆమె తల్లడిల్లిపోయింది. తలగడాలో తలదాచుకుంది.

* * *

ప్రసాదరావు హైద్రాబాద్ రాగానే మధుమూర్తిని వాళ్లాఫీసులో కలుసుకున్నాడు ఇద్దరూ కాంటీన్‌కివెళ్ళి కాఫీ తాగారు. ప్రసాదరావ్ అడిగాడు.

"ఏరా కవిమిత్రమా! ఎలాగుంది ఉద్యోగం? అయినా యిదేం ప్రశ్ననా తెలివి తక్కువ కాపోతే. ఊళ్ళుతిరగాలని వువ్విళ్ళూరే నిన్ను పట్టుకుని, నువ్వు చేసే టెంపరరీ గుమాస్తా గిరెలా వుందని అడగట మేవిటినాబొంద!"

"అసలు నీకు కర్టసీ అంటో తెలిసి చస్తేకదూ! చెట్టంత మిత్రుడు కానివూళ్ళో కాలుపెట్టేసరికి నువ్వేమో బెజవాడ వుడాయించావాయె! ఇక్కడ నే నొక్కడ్నీ ఎంత యిబ్బంది పడిపోతానో! ఏమైనా గ్రహించావా? ఆ సరస్వతే లేకపోతే యీసరికి మా వూళ్ళో వుండేవాడ్ని."

"ఏమయిందేవిటి కథ?"

"ఆ అమ్మాయి పుణ్యమాంటు రూం దొరికింది. ఇంత కాలక్షేపానిగ్గూడా నోచుకున్నాను. ఇదిచాలదూ? బాల్య మిత్రుడివి అన్యాయం చేసినా, కాకతాళీయంగా స్నేహం కలిసిన సరస్వతి ఆదరించింది. ఆ అమ్మాయికి నే నెప్పుడూ కృతజ్ఞుడ్నే."

"కృతఘ్నుడా! ఆమెను నాకు పరిచయం చేసిన భవదీయుడ్నే మరిచి దెప్పిపొరేస్తున్నావుట్రా!"

"ఆ . . . .మరె. . . పేద్ద బడుద్దాయి ఉద్ధరించాడని పొగిడిపారెయ్యమంటావ్. అ. . .అది సరే గాని బెజవా డెందుకు వెళ్ళావురా?"

"ఎవడ్రా వాడూ?" పైగా రచయితనని చెప్పుకుంటాడూ! ఆమాత్రం గ్రహించలేవుట్రా. పెళ్ళీడు కొచ్చిన సుపుత్రుణ్ని, పెద్ద వయస్సు కొచ్చిన తండ్రి అర్జంటుగా రమ్మని ఉత్తరం రాశాడంటె అర్థమేవిటంటావ్?"

"హారినీ. . . .అదా సంగతీ . . .అయితే వప్పుకున్నావా?"

"మన కింతలో పెళ్ళీ గిళ్ళీ వద్దని హెచ్చరించాం. నా పెళ్ళేదో నేనే చేసుకుంటానని హామీ ఇచ్చాం. నీ కథల్లో హీరోలాగా మాటాడేశాను."

"సరాసరి సంతోషించాంగాని నా కవతల బోల్డంత పనుంది సాయంకాలం కనుపించు. తీరిగ్గా మాటాడుకుందాం"

"పెద్దలు తమమాట కాదంటానా, మహానుభావా? అయితే వస్తా, శెలవా మరి" అంటూ ప్రసాదరావు వెళ్ళిపోయాడు

—సాయంత్రం త్వరగా వెళ్ళిపోదామనుకున్న మధుమూర్తిని ఆఫీసుపని అంత త్వరగా వదిలిపెట్టలేదు. కాసేపు కూర్చునిపోదూ — అని బ్రతిమలాడింది. కూర్చోక తప్పిందికాదు.

అసలీ గుమాస్తాగిరి చాలా తమాషాగా వుంటుంది. పైవాడికి కిందివాడూ, వాడికి వాడికింది వాడూ ఇలా స్టేజీలవారీగా తలలొంచి మెసలాలి పొరపాటున తలెత్తాడో వాడి పని మూడిందన్నమాటె.

పైగా—లతని సీటుకీ, అతనికీ ఏదో కొంత అవినాభావసమ్మంధమూ, అమూల్య బాంధవ్యం అంటిపెట్టుకుని వుంటుంది. పాపంపెరిగినట్టు రోజురోజుకీ ఆ రెండు శాల్తీలమధ్యా ఆత్మీయత పెరిగిపోతుంది. ఈ తతంగమంతా చూస్తూంటె తల్లితండ్రులు పెట్టిన పేరు కాస్తా ఎగిరిపోయి, ఆ స్థానాన్ని సీటు తాలూకు పేరు రాజ్యం చేస్తుంది. ఉదాహరణకి—'ఇవ్వాళ ఏ టు రాలేదట్సుంది' అంటారేకాని ఫలానా సుబ్బారాయు డెందుకు రాలేదని ఎవడూ అనడు.

మధుమూర్తి ఉద్యోగంలో చేరిన ఈ కొద్ది రోజుల్లోనే ఆఫీసు వాతావరణాన్ని బాగా ఆకళింపు చేసుకున్నాడు. ఇన్నాళ్ళూ సాగిన అతని జీవితంలో ఇదొక నూతన అధ్యాయం!

ఆలోచిస్తూనే పని ముగించుకున్నాడు. బయటకొచ్చేసరికి ఆఫీసు గడియారం ఆరు మూలిగింది.

—రూం తలుపు తెరుస్తూ, సరస్వతిగదివైపు చూశాడు. ఆమెగదికి తాళంవేసివుంది. బహుశా యింకా వచ్చివుండదనుకున్నాడు. స్నానం వగైరా ముగించుకుని ప్రసాదరావుకోసం ఎదురుచూస్తూ, రూంలోనే కూర్చున్నాడు.

ఏడుగంటలయింది. అతను రాలేదు. ఏడూ దాటింది. అయినా రాలేదు.

మధుమూర్తికి కోపం వచ్చింది. మళ్ళీ అంతలోనే సముదాయించుకున్నాడు. బహుశా ప్రసాదరావు వచ్చినప్పుడు తనింకా రాలేదేమో. తనకోసం చూచి చూచి వెళ్ళిపోయాడేమో.

---

ఒకడు:-మీా సామాను దారికడ్డంగా వుంది. వచ్చేపోయేవారు పడుతారు.

ప్రయాణీకుడు:-దాన్ని అలా వుండనీయండి. ఎవరో ఒకరు నాకు దాన్ని గురించి జ్ఞాపకం చేస్తూ వుండకపోతే సామాను మరచిపోతాను.

స్వామి శ్రీ (అనంతపురం)

---

మధుమూర్తి కేమీా తోచడంలేదు. బాతాఖానీ వేసుకుందామంటే సరస్వతి కూడా లేదాయె. ఇవ్వాళెందుకని లేటయిందో మరి. ఏడయినా రాలేదంటె?. సినిమా కెళ్ళిందేమో.

అన్నపూర్ణమ్మగారు బయట నించుండడం చూశాడు.

"సరస్వతి రాలేదాండి?"

"వచ్చింది బాబు . . .ఎవరో ప్రసాదరావుట, అతనితో కలిసి వెళ్ళింది."

మధుమూర్తి ఆశ్చర్యపోయాడు. తనకోసం యింతదూరము పనిగట్టుకు వచ్చిన ప్రసాదరావు, తనని కలుసుకోకుండానే సరస్వతితోపాటు వెళ్ళాడు. మధుమూర్తికి కించిత్తు కోపం గూడా వచ్చింది.

ప్రసాదరావు ఉద్దేశ్యమేమిటి? తనకంటె ఎక్కువయ్యిందా సరస్వతి? ఇటు సరస్వతి ప్రవర్తన గూడా అలాగేవుంది. ప్రసాదరావు రాగానే వెళ్ళిపోడంలో అమె అభిప్రాయం?

ఇద్దరికీ తను పనికిరానివాడా? తనమీద వాళ్ళకసలు రిగార్డే లేనట్టుంది. మధుమూర్తికి ఉక్రోషం ఎట్టుకొచ్చింది.

ప్రసాదరావు ఈవూళ్ళో లేనన్నాళ్ళూ తనతోపాటు తిరిగింది సరస్వతి. ఇప్పు డతను తిరిగి రాగానే తనని ఉపేక్షిస్తుంది ప్రసాదరావూ అంతె అంతే వీళ్ళు తనమీద చూపిస్తున్న అభిమానం యావత్తూ కేవలం వూసుపోకేనా?

విసుగ్గా రూంలోకి వెళ్ళి తలుపు ఛళ్ళున మూశాడు. అల్లాగే పడకమీద వాలిపోయాడు. జరిగిన చిన్న సంఘటనకే అతని మనసు చిరాకుచెందింది

హఠాత్తుగా అతనికో ఆలోచన మెదిలింది! భయపడిపోయా డతను!

తనీవూళ్ళో ప్రసాదరావుని కలుసుకున్న తొలి రోజు గుర్తుకొచ్చింది. అప్పుడతను సరస్వతిగురించి ఏమేమో చెప్పాడు. అతని మాటల్లో సరస్వతిని అతను ప్రేమిస్తున్నట్టుగూడా తేలింది

ప్రసాదరావు సరస్వతిని ప్రేమిస్తున్నాడు. ఇది జరక్కూడదు.

ఏం?

అంతే . . సరస్వతి తనకే కావాలి. తను సరస్వతిని మినహా మరొకళ్ళని స్వీకరించపోడు.

అయితే?

ప్రసాదరావుకి చెప్పాలి. ఆమెతో తిరగొద్దని హెచ్చరించాలి

ఇది స్వార్థం!

ఆమాటకొస్తే ప్రసాదరావుదీ స్వార్థమే. తనూ ప్రసాదరావూ అనే మాటేముందిగనుక—స్వార్థం ప్రతివాడికీ వుంటుంది ఉండాలి అలాకాదని ఎవడైనా ఆదర్శం పలికితే, అదంతా వట్టి బూటకమవుతుంది. అందరిమధ్యా నటిస్తున్నట్టవుతుంది. మనిషైన ప్రతివాడికీ స్వార్థం అంతరాంతరాల్లో పని చేస్తుంది. స్వార్థం లేకపోతే సుఖంలేదు. మనిషి తన సుఖంకోసం ఎంత పనైనా చేస్తాడు. చెయ్యగలడు.

మధుమూర్తిని స్వార్థం జయించింది. అతనే స్వార్థాని కావాలని కోరుకున్నాడు. ఎవరైనా ఇదేమిటని అడిగితే 'నేనూ మనిషినే' అంటాడు

తొమ్మిదయింది! పదయింది! పదీ దాటింది! వాళ్ళింకా రాలేదు. ఇంతలో రారు. రాలేరు. ఇద్దరూ కలిసి ఏవిటో, ఏవి టేవిటో చెప్పుకుంటారు, నవ్వుకుంటారు. తనని పూర్తిగా మరిచిపోయి వుంటారు.

తలగడాని కోపంగా విసిరేశాడు. ఆరాత్రి అతను నిద్రపోయింది బహు కొద్దిగంటలు మాత్రమే!

మధుమూర్తికి కాస్త లేటుగా తెల్లవారింది. కాలకృత్యాలు తీర్చుకునేసరికి సరస్వతి సూర్యారావుగారింటికి ట్యూషన్ చెప్పటానికిగాను వెళ్ళిపోయింది తను తిన్నగా ప్రసాదరావు ఆఫీసుకు వెళ్ళాడు. కాని అతను వెళ్ళేసరికి ప్రసాదరావు ఆఫీసులోలేడు. విసుగ్గా తిరిగి తన ఆఫీసు కెళ్ళిపోయాడు

సరస్వతితో తిరగొద్దని ప్రసాదరావుకీ, తన ప్రేమ విషయం సరస్వతికీ ఇవ్వాళే చెప్పివేయాలని నిశ్చయించుకున్నాడు ఈ విషయాల్లో జాప్యం చెయ్యడం భావ్యంకాదని గూడా అనుకున్నాడు.

మనసు ప్రశాంతిగా వున్నప్పుడే మనిషి ప్రతి విషయాన్నీ అతి జాగ్రత్తగా చూచుకుంటాడు. మనసులో తుఫాన్ రేగుతున్నప్పుడుమాత్రం అతనికి

ప్రతి చిన్నవిషయమూ కొండంత సమస్యగా, విష పూరితంగా కనుపించడం సహజం మధుమూర్తి విషయంలో సరిగ్గా ఇదే జరిగింది.

అతను చేసుకున్న ప్రతి నిర్ణయం వెనుక అతని ఆవేశం, ఉద్రేకం చోటుచేసుకున్నాయి.

—ఆ సాయంత్రం యింటికొచ్చాడు. మళ్ళీ సరస్వతి గదితలుపు తాళంవేసివుండటం చూస్తుంటె అతనికి వళ్ళు మండిపోయింది సరిగ్గా అదే సమయానికి అన్నపూర్ణమ్మగారు వచ్చారు.

"నిన్న వచ్చిన ప్రసాదరావుతోపాటె కలిసి వెళ్ళానని చెప్పమంది బాబు. నీకోసం యింతవరకూ చూచే వెళ్ళారు. . . . .నిజం దాచకుండా చెప్పు మీ యిద్దరిమధ్యా ఏమైనా పొరపొచ్చా లొచ్చాయా?" అని అడిగిం దావిడ.

"అబ్బే. . . .అవేం లేవండి" అంటూ గదిలోకి వెళ్ళిపోయాడతను

నిన్న వెడితే వెళ్ళారు. ఇవ్వాళగూడా తనను విడిచిపెట్టి వెళ్ళడంలో వాళ్ళ ఉద్దేశ్యమేమిటి? పైగా తనకోసం ఎదురుచూచి మరీ వెళ్ళారుట. ఇదేమీ నమ్మతగ్గదిగాలేదు

ఎప్పుడూ అడగని అన్నపూర్ణమ్మగారు ఇవ్వాళే అనుమానించి, 'మీమధ్య పొరపొచ్చాలొచ్చాయా' అని అడిగింది. అవతలివాళ్ళుగూడా అనుమానిస్తున్నారు. ఇది భరించలేకపోయా డతను.

మధుమూర్తికి కోపం విపరీతంగా పుట్టుకొచ్చింది!

తలుపుకి తాళంకూడా వెయ్యకుండానే బయట కొచ్చాడు. భోజనంకూడా చెయ్యకుండా ఆ రాత్రంతా యిష్టంవచ్చినట్టు తిరిగేశాడు మధుమూర్తి అన బడే ఒక ప్రఖ్యాత రచయిత!

ఆ విశాలనగరానికి ఇతని బాధేమిటో అర్ధం కాలేదట్టుంది — మామూలుగానే గడిపివేసింది ఆ రాత్రిని !

* * *

"మీకోసం ఎవరో వచ్చారు సార్" ప్యూను వినయంగా చెప్పాడు.

"ఎవరు?" ప్రసాదరావు వ్రాసుకుంటూనే అడిగాడు.

"తెలియదండి. జుత్తంతా చిందరవందరగా వుంది. బట్టలు నలిగిపోయాయి. కళ్ళు ఎర్రబడి వున్నాయి. రాత్రంతా ప్రయాణంచేసినట్టున్నారు. బయట నిలబడ్డారు". కొత్తగా వచ్చే ప్రతి శవసాహిత్యాన్ని చదివి వంటపట్టించుకున్న కుర్రకారు ప్యూను వాలకం చూస్తుంటే ప్రసాదరావుకి నవ్వు వచ్చింది.

ఇంత పొద్దునే నాకోసం వచ్చిం దెవరబ్బా అనుకుంటూనే బయటకొచ్చాడు ప్రసాదరావు సిగరెట్టు కాలుస్తూ నిలబడ్డ మధుమూర్తిని చూస్తూనే—

"ఓయ్. . . .నువ్వట్రా. ఇంకా ఎవడో అనుకున్నాను ఏమిటీవేషం. రాత్రేమైనా నాటకం వేశావేమిటి" అన్నాడు మధుమూర్తి అవతారంచూచి ఆశ్చర్యబోతూ.

"అంతా నాటకంగానే వుంది. నీతో ముఖ్య విషయం మాటాడాలి. కాంటీన్‌కి పద ముందు."

మధుమూర్తి మాటతీరు కొత్తగా వుండటం గమనించి మరింత ఆశ్చర్యపోయాడు ప్రసాదరావు.

# వి వ శ వ

ఇద్దరూ కాంటీన్లో కూర్చున్నారు.

"చెప్పేదేదో తీరుబడిగా చెప్పుదువుగాని...... ముందేమన్నా తినడానికి తీసుకో. రాత్రంతా కడుపు మాడ్చుకున్నట్టున్నావ్" అన్నాడు ప్రసాదరావు

"నా కిప్పుడేం వద్దుగాని, నే నడిగిందానికి జవాబు చెప్పు. ఈ రెండ్రోజుల్నుంచీ నన్ను కలుసుకోలేక పోవటానికి కారణం?"

"హార్నీ ఉద్రేకం ఎండిపోను! ఇదా నువ్వడిగే ముఖ్య విషయం!" పకపకా నవ్వేశాడు ప్రసాదరావు.

"నవ్వకు. జవాబు చెప్పు" సీరియస్‌గా అడిగాడు మధుమూర్తి.

ఇది మరీ విడ్డూరమనిపించింది ప్రసాదరావుకి

"కలుసుకోవాలనే వచ్చాను. నువ్వు కనుపించక పోతే సరస్వతితోపాటు హుస్సేన్‌సాగర్‌కి వెళ్ళాను."

రెండు క్షణాలు నిశ్శబ్దం. తర్వాత —

"నువ్వు సరస్వతిని ప్రేమిస్తున్నావ్‌గదూ!" మధుమూర్తి ప్రసాదరావువంక నిశితంగా చూస్తూ అడిగాడు.

భార్య:-"ఏమండీ! అస్తమానం సిగరెట్లు కాల్చవద్దు. మిమ్మల్ని చూసి అబ్బాయి నేర్చుకుంటాడు." అని చెప్పాలా?

భర్త: అస్తమానం నన్ను తిట్టవద్దు. నిన్ను చూసి అమ్మాయి నేర్చుకొంటుంది.

స్వామి శ్రీ (అనంతపురం)

అతనేం చెప్పలేదు!

"దానికి జవాబు చెప్పకు ప్రసాదం!" కాని నువ్వు నా కో మాటివ్వాలి."

ఇంతవరకూ ఛడామడా వాగేసిన మధుమూర్తి గొంతుకలో ప్రాధేయత స్పష్టంగా వినిపించింది.

క్షణక్షణానికి మారిపోతున్న మధుమూర్తిని గమనిస్తున్న ప్రసాదరావు కారణమేమిటో తెలియక సతమతమవుతున్నాడు.

మళ్ళీ మధుమూర్తే అన్నాడు

"నువ్వు సరస్వతితో తిరగడం మానెయ్యాలి"

"మధూ!"

"అడ్డు చెప్పకురా ప్రసాదం. నా గురించి యీ చిన్నిసాయం చేసిపెట్టు."

"ఏమిటీ తలతిక్కవాగుడు. నువ్వు మాటాడేది నాకు కాకపోయినా, నీకైనా అర్ధమౌతుందా?ఏమిట్రా అసలు విషయం"

"క్షమించు ప్రసాదం! బలహీనత నాకూ, నీకూ అందరికీ సహజమే. నా గురించి నేనేమో అనుకున్నా, అనుకుంటూన్నా. కారణంగూడా చెప్పగలను అది వింటే నువ్వు నవ్వుతావ్. నాకు తెలుసు. ప్రాధేయ పడుతున్నా నువ్వు సరస్వతితో తిరగడం మానేయ్'

"నీకు పిచ్చిగానిపట్టలేదుగదా నిజం చెప్పున్నా మధూ—నువ్వింతకుముందు నాతో ఇలా ఎప్పుడూ మాటాడలేదు. ఇవ్వాలెందుకనో. . . . ."

"నేను సరస్వతిని ప్రేమిస్తున్నా ప్రసాదం."

అమాట అప్పటిగ్గూడా చెప్పకపోతే యిం కాసేపటికి ప్రసాదరావు అన్నట్టు యింకా 'పిచ్చి'వాడై పోతాడేమోనని మధుమూర్తి భయపడినమాట వాస్తవం!

ప్రసాదరావు మాటాడలేదు కాని అతని తొట్రుపాటుమట్టుకు మూగగా ఏదో మాటాడింది. అది అర్ధంగాని మధుమూర్తి అతనివంక అలానే చూస్తుండిపోయాడు.

"బాగా ఆలోచించుకునే యీ నిర్ణయానికి వచ్చావా మధూ?"

"అవును."

"కాని కథల్లోమాదిరి వుండవురా జీవితాలు' మనిషిని అర్ధం చేసుకోడం అనుకున్నంత తేలిక్కాదు. నువ్వు ప్రేమించే సరస్వతి ఎవరు?—ఇది నీకు తెలియదు. నిగూఢ రహస్యాలు హృదయంలో పెట్టుకుతిరిగే మనిషిని 'యిది నువ్వ'ని కేటాయించడంగాని, 'నువ్వుతప్ప నాకెవరూ లేరని' గుడ్డిగా వాగేయడంకాని పొరపాటవుతుంది! నీలాగే ఆ అమ్మాయికూడా ఈ ఊరికి కొత్త. ఇంతకు ముందు మీ రెవ్వరో మీకు తెలియదు. పరిచయమైన నాలుగురోజుల్లోనే ఆమె గురించి ఏం తెలుసుకున్నావ్ నువ్వు?"

"నా క్కావలసింది ఆ అమ్మాయి మాత్రమే."

"అలా కథ నడుస్తుంది. కథలా జీవించడం సులభంకాదు. వందేళ్ళ జీవితాన్ని యింత తేలిగ్గా నిర్ణయించుకోకు" వేదాంతిలా చెప్పాడు ప్రసాదరావు.

"నువ్వేం తెలుసుకుని సరస్వతిని ప్రేమిస్తున్నావ్?" ఇది కేవలం మధుమూర్తి అమాయకత్వమే కావచ్చు.

అందుకే నవ్వుకున్నాడు ప్రసాదరావు.

"నీతో ఆమెను ప్రేమించానని చెప్పాల్సివస్తే అది యిన్నాళ్ళా తర్జన భర్జనలు చేసిన నిర్ణయమే అవుతుంది. అదీగాక ఆ అమ్మాయిగురించి పూర్తిగా తెలుసు నాకు" తాపీగా అన్నాడు ప్రసాదరావు.

"ఇదంతా నా కనవసరం సరస్వతిని పెళ్ళిచేసుకోవాలనుకుంటూన్నా!"

"నీతో నాకున్న పరిచయం నన్ను మోసగించదు మధూ! నువ్వామెకు తగినవాడవు కావు ఆమెను చేసుకుని సుఖపడేదేమీ లేదు. ప్రియమిత్రుడివి గనుక యింతగా చెపుతున్నా."

"యూ.. ..యూ...."

"ఆవేశపడకు. సరస్వతంటే నీకు నచ్చిన, నువ్వు మెచ్చిన, యువతేకాదు—ఆమెవెనుక నీకు సరిపడని చరిత్ర దాగివుంది మధూ."

"నువ్వు వట్టి మోసగాడివి. ఏదో అభూతకల్పన చేసి నన్ను వంచించాలనుకుంటున్నావ్." ం

"నాకు తెలిసినంతవరకూ నన్ను నమ్మినవాళ్ళ కెవరికీ ద్రోహంచెయ్యలేదు నేను. చెయ్యలేను గూడా"

"నా కేం జరిగినా పర్వాలేదు. నువ్వుమాత్రం

ఆ అమ్మాయితోపాటు తిరగొద్దు" కోపంగా అన్నాడు.

ప్రసాదరావు కాసేపు ఆలోచించాడు.

"ఈమాటే గనుక మరొకడు అనివుంటే ఏమనే వాడినో తెలియదుకాని, నువ్వుకాబట్టి సహించి వూరుకుంటూన్నా. తోటిమనిషిని అదుపులో పెట్టు కోటానికి అధికారం నీకు లేదని తెలిసిగూడా శాసి స్తున్నావ్ నన్ను సరే . . అలాగే నీకు నేను అడ్డు రాను. నిరభ్యంతరంగా నీ ప్రేమని వెల్లడిచేసుకో. కాని ఆమె నీలా అమాయకురాలుమాత్రం కాదు"

"ఇక నువ్వేం చెప్పకు వస్తానింక" మధుమూర్తి లేవబోయాడు.

"ఒక్క క్షణం! యీ చిన్నివిషయానికి మన స్నేహం తెంచుకోవద్దు. ఎప్పుడూ నవ్వుకుంటూ మాటాడుకునే మన మధ్య యింత గాంభీర్యం నన్ను భయపెట్టేసిందిరా మధూ!" అతని గొంతుకలో గాద్గదికం స్పష్టంగా వినిపించింది. కళ్లల్లో నీళ్ళు తిరిగాయి. మళ్ళీ అతనే అన్నాడు.

"ఎప్పుడైనా ఖాళీ దొరికితే ఇప్పటివరకూ నీ, నా మధ్య జరిగిన సంభాషణంతా సింహావలోకనం చేసుకో. నీకే అర్ధమౌతుంది–నువ్వెంత ఉద్రేకంలో మునిగిపోయావో! ఏది ఏమైనా నీ స్నేహాన్ని సర్వదా వాంఛిస్తాను. నువ్వు రచయితవేగాని ఏమీతెలియని అమాయకుడివిరా మధూ. అందుకే నువ్వంటే జాలి నాకు వెళ్ళింక." మధుమూర్తి వెళ్ళిపోయాడు. అతను వెళ్ళినవైపే చూస్తూ కూర్చుండిపోయాడు ప్రసాదరావు.

*      *      *

సరస్వతి సూర్యారావుగారింటికి వెళ్ళబోయేంతలో తన గదిగుమ్మం దగ్గర నిలబడ్డ మధుమూర్తి ఆమెను పిలిచాడు. ఆమె ఆగిపోయింది.

"ఒక్క పావుగంట నాకోసం ఆగుతారా?"

ఏమిటి సంగతన్నట్టు చూచిందామె

"ఇలా లోపలికొచ్చి కూర్చుంటే సంతోషిస్తాను."

ఆమె లోనికి వచ్చి కూర్చుంది.

"మీ కెన్నాళ్ళనుంచో చెప్పాలని దాచుకున్న విషయం ఈనాడు చెప్పకతప్పదు. అన్యధా భావించక పూర్తిగా వింటారని ఆశిస్తాను"

"చెప్పండి."

"థాంక్యూ . . .ఇంతవరకూ నా గురించి మీకు చెప్పుకోలేదు మీ కిప్పుడు వినాలనివున్నా, లేకపోయినా చెప్పక తప్పదు మన స్నేహం యీ మాత్రం అవకాశ మిచ్చినందుకు ధన్యుడ్ని.

"ప్రసాదం చెప్పినట్టు నేను గొప్పింటి బిడ్డను. ఈ ఉద్యోగం చేయవలసిన అవసరం నిజంగా నాకేమాత్రమూ లేదు అయినా చేస్తున్నాను దీనికి మొదటి కారణం స్వవిషయం; రెండో కారణం మీరంతా అనుకూంటూన్నట్టు సరదాకోసం. స్వవిషయం చెపుతాను.

"మొన్న మొన్నటివరకూ—అంటే మీతో పరిచయభాగ్యం కలుగనంతవరకూ నాకు 'స్త్రీ' అంటే ఒకవిధమైన ఏహ్యాభావముండేది. . . ఆశ్చర్యపడకండి . . . .మీరు నాకు తెలిసిన మరుక్షణమే ఆ భావం కాస్తా మాయమైపోయిందంటె ముఖ్య కారణం మీరు"

"నేనా? భలేవారేనే! మొత్తానికి రచయితలనిపించుకున్నారు" ఆమె నవ్వుతూ అంది.

"రచయిత. . . .రచయిత. . . .రచయిత !. . వృధాగా మీరంతా కలిసి రచయితకు కొన్ని క్వాలిఫికేషన్లిచ్చేస్తున్నారెందుకని? వాడూ మీలాంటి మనిషే కదా? మీలాగే తింటాడు, తిరుగుతాడు. అంతేగాని వాడెక్కడ్నుంచో ఊడిపడ్డ విచిత్ర జంతువుమాత్రం కాదు సరస్వతిగారూ!" అతను విసుక్కున్నాడు.

"పోనీండి. తప్పు నాది. . . .చెప్పండి మీ కథ"

"నే పుట్టిన రెండేళ్ళకు అమ్మ కన్నుమూసింది. నాన్న లౌక్యుడు. కేవలం నా పోషణనిమిత్తమే నంటూ పార్వతిగార్ని పెళ్ళి చేసుకున్నారు. ఆవిడను అమ్మ బ్రతికున్నరోజుల్లోనే ప్రేమించారుట నాన్న. సంఘం నియమించిన కట్టుబాట్లకు భయపడి ఆమెను చేరదియ్యకపోయినా, ఆమంటె ప్రాణం పెట్టేవారని మావయ్య వాళ్ళు చెప్పేవారు. అమ్మ అడ్డుతొలిగింది. పార్వతిగారు నా తల్లిగా మా యింట్లో అడుగుపెట్టింది. నాన్న ధ్యేయం ఫలించింది. పెరిగాను పెద్దవాడ్నవుతూన్నాను.

"ఇక్కడ నా సవతితల్లిగురించి కొంత చెప్పుకోవాలి.ఆమె వస్తుతాలేని కుటుంబంనుంచి వచ్చిన వ్యక్తి. నాన్నను పెళ్ళిచేసుకున తర్వాత ఆ లేదనే పదం బొత్తిగా దూరమయంయ్యింది. ఆరీత్యా ఆమె పుట్టింటివారికి ఆరి కంగా సహాయంచేస్తూండేదావిడ

"నేను కాలేజీలో ప్రవేశించాను. పార్వతిగారివల్ల నే ననుభవించిన మనఃక్లేశం ఏమీలేదు. మొదట్నుంచీ ఆమెకు నేనంటే ముభావమే తప్ప, మరో అభిప్రాయం వుండేదికాదు. కొన్నాళ్ళకి రాథ మా యింటికొచ్చింది.


"రాథ పార్వతిగారికి మేనకోడలు. ఎందుకనో సరిగ్గా చెప్పలేనుగాని, నాకో వింతైన మనస్తత్వం అలవాటయిపోయింది. కొందర్ని చూస్తూంటె విపరీతమైన అభిమానం, మరి కొందరి చూస్తుంటె మండు కొచ్చేంత కోపం—ఏ కారణం లేకుండానే కలిగేది నాకు. రాథపై రెండోగుణం బాగా పనిచేసింది. దాని కొంత కారణం ఆమె ఆడంబరం, గర్వంనూ.

"మా కాలేజీలోనే చదివేది రాథ. నాకంటె ఒక సంవత్సరం జూనియరు. కాలేజీలో అంతా ఆమెను మారుపేర్లతో పిలుస్తూండేవాళ్ళు. దానికితగ్గట్టు ఆమె ప్రవర్తన గూడా అలాగే వుండేది. నాకిది సరిపడేదికాదు. ఎవరైనా రాథను పల్లెత్తుమాటంటె నా ప్రాణం చివుక్కుమనేది. ఒకటీ రెండుమార్లు రాథని హెచ్చరించాను—కాస్త అణకువగా వుండమని 'నీకెందుకు పోదూ'—అని ధిక్కరించింది.

"గుర్నాథం మా కాలేజి బెస్ట్‌యాక్టర్! నిజ జీవితంలో గూడా అతను నటుడే! రాథ అతని వల్లో పడిపోయింది. గుర్నాథం గురించి నాకు బాగా తెలుసు. వాడంత దగుల్బాజీ,దౌర్భాగ్యుడూ మరొకడు లేడు. ఆమె వాడితో తిరుగుతూంటె నాకెదో భయంగా వుండేది.

"ఒకసారి రాథకి చెప్పిచూశాను. నవ్వి వూరుకుంది. మరోసారి హెచ్చరించాను. . . .'నీకు కాకుండా పోతున్నాననా నీ బెంగ' అని దెప్పిపొడిచింది. నా అభిమానం దెబ్బతింది. అప్పట్నుంచీ ఆమె విషయమేదీ పట్టించుకోలేదు నేను. పైగా ఆమంటే అసహ్యం గూడా పుట్టుకొచ్చింది.

"ఏది జరక్కూడదో అదే జరిగింది! గుర్నాథం రాథని వంచించి పలాయనం చిత్తగించాడు. ఇంట్లో ఈ విషయాలు తెలిసేవికావు. ఒకరోజు గదిలో రాథ వంటరిగా కూర్చుని ముఖాన్ని చేతుల్లో దాచుకుని ఏడుస్తూంది. ఎటువంటివాడికైనా ఆమె నా పరిస్థి



ఉల్లోమాస్తే గుండె తరుక్కుపోగలదు. నేనలా అనుకోలేకపోయాను.

"రాధ నన్నుచూచి చిన్నబుచ్చుకుంది. నవ్వు కుంటూ వెళ్ళిపోయాను. ఒకరోజు రాధ పెళ్ళివిషయం కదిపారు. చివరకు తేలిందిది : నేను రాధని చేసుకో వాలిట. ఇంత సాహసం నే చెయ్యలేను! అందుకనే చేసుకోనని ఖచ్చితంగా చెప్పాను. పార్వతిగారు ఆరోజు నాపై నెంత కోపాన్ని ప్రదర్శించారో ఇప్పటికీ గుర్తే."

"ఇంతవరకూ ఇంట్లో రాధ విషయం తెలియ దనుకున్నాను. కాని ఆ రాత్రి కాస్త ఆలస్యంగా యింటి కొచ్చాను. రాధగదిలో పార్వతిగారు, రాధ మాటాడు కుంటున్నారు. వాళ్ళ మాటలు వినాలనే కుతూహలం నను లొంగదీసింది. విన్నాను. ఆశ్చర్యపోయాను. విభ్రాంతుడనయ్యాను. పార్వతిగారు రాధ నోదార్చుతూ అంటుంది—'స్త్రీకి శీలం పెట్టని ఆభరణం. అయినా నీకింత తొందరపాటు పనికిరాదు రాధా. అయిం దేదో అయిపోయింది. అంతా మరిచిపో. నీ పెళ్ళి మధుతోచేసే బాధ్యత నాది. ఆయనగారితో నీ పెళ్ళి విషయం గట్టిగా చెపుతాను. మధు వినకపోతే ఆస్తిలో చిల్లిగవ్వయినా దక్కనివ్వనని భయపెట్టమని హెచ్చ రిస్తాను. నామాట ఆయన వింటారనే నమ్మకం నాకుంది. తండ్రిమాట జవదాటడు మధు. నిశ్చింతగా వుండు" ఇంకా ఏదో చెప్తుందికాని, నే నక్కడ నిలబడలేక బయటకొచ్చాను.

"ఆరాత్రే స్త్రీ జాతిమీద నాకు ఏహ్యభావం పుట్టుకొచ్చింది. చివరికి ఓ నిశ్చయానికి వచ్చాను. నే నింకా ఆ యింట్లో, ఆ వాతావరణంమధ్య వుంటే నాన్నగారికీ, నాకూ ఎప్పుడూలేని మనస్పర్ధలు రాక తప్పవు. రాధ చేసిన తప్పు నాన్నకి చెప్పగలను. అయితే ఆమెను అల్లరిపెట్టడం నాధ్యేయంకాదు. అందుకే ఆ యింటినుంచి పారిపోయి ఈ వూరు వచ్చాను. ఉద్యోగం చేస్తున్నాను.

"ఈ విషయం ఇంతవరకూ ప్రసాదరావుక్కూడా చెప్పలేదు. వాడితో సరదాకోసమే ఉద్యోగం చేస్తున్నా నని చెప్పాను. ఇప్పుడు మీకూ నా పరిస్థితి చెప్పే వాడ్ని కాదు. అయితే చెప్పక తప్పలేదు. మీ రిదంతా కథకాదని నమ్మితే ధన్యుడ్ని."

"భలేవారే. . . .కథనుకోటానికి మీరేం కల్పించి చెప్పలేదుగా."

"ఇంతా ఎందుకు చెప్పానో గూడా గ్రహించారా?"

"వూహు. . . . ." తల తాటించింది.

"జీవితం సుఖమయంగా వుండాలంటే మనసుకి నచ్చినవ్యక్తి నాతో భాగంపంచుకోవాలనే ఆకాంక్షి వా కుండటం సహజం. ఇంతకుముందు అలాంటి వారెవ్వరూ నాకు తటస్థించలేదు. ఇప్పుడు మీరు కలిగారు నా అదృష్టవశాత్తు."

"మిమ్మల్ని "అంటే?" పెళ్లిచేసుకోవాలనుకుంటున్నా సరస్వతీ!"

ఆమె బిత్తర పోలేదు. ఇలాంటిమాట అతన్నుంచి ఎప్పుడైనా వినాల్సివుంటుందని ఆమెకు తెలుసు. అయితే ఆ ఘట్టాన్ని ఇంత త్వరగా మాత్రం ఊహించలేదామె.

నిశ్శబ్దం నిలిచింది. మళ్ళీ అతనే అన్నాడు—

"మీ మంచితనం నన్ను ఆకర్షించింది. స్త్రీల పైనవున్న నా వికృత భావాన్ని దూరం చేసింది—"

# వి వ శు హ

"నన్నూ ఆలోచించుకోనివ్వండి" ఆమె అతని మాట కడ్డుపడింది.

"ఏ నిర్ణయాన్నీ అంత త్వరగా చేసుకోలేక పోతున్నాను. క్షమించండి. వేళయింది. వస్తాను" అంటూ ఆమె వెళ్ళిపోయింది.

మధుమూర్తి ఆరోజు సెలవుపెట్టి రూంలోనే కూర్చున్నాడు.

* * *

రాంబాబుకి పాఠం చెబుతోంది సరస్వతి. రోజూ చక్కగా బోధించే పంతులమ్మ ఈరోజు యింత హడావిడిగా, గంద్రగోళంగా చెప్పెయడం వాడికి నచ్చలేదు. పంతులమ్మ మనసుని పట్టుకు పీడిస్తున్న సమస్య ఏవిటో వాడికి తెలిస్తేగదూ! అందుకే అమాయకంగా అన్నాడు.

"ఏవిటండీ మాష్టారూ ! ఇవ్వాళ మీకూ, అక్కయ్యకు మళ్లే మనసు మనసులో లేదా"

తనవాలకం ఆ కుర్రాడు గమనించినందుకు గాభరాపడిపోయింది సరస్వతి !

"రేపు మా'బావగా రొస్తున్నారుగా ఫోరెన్నుంచి.

అమ్మాయి:-మాష్టరూ నా కంఠం ఎప్పటికైనా ఉపయోగం లోకి వస్తుందా?

సంగీతం మాష్టరు:-ఆ! ఇళ్ళంటుకొన్నప్పుడు.

కరియావుల రాం (కావలి)

అందుకని కాబోయే శ్రీమతి సువర్చలా రాజేంద్ర గారు ఇవ్వాళనుంచే మతి పోగొట్టుకున్నారు!" అని వాళ్లక్కయ్య మనసెందుకు బాగోలేదో చెప్పాడు. అంతలో సువర్చల అక్కడికి రానే వచ్చింది.

"ఓరి పిడుగా ! ఏవిట్రా చెప్తేస్తున్నావ్. వుండు నీ పని చెప్తా!" అంటూ వాడి చెవి మెలి పెట్టింది.

"వదలవే అక్కా! ఇది బావగారిచెవికాదు. . . . నాదే. . . .నాది" అన్నాడు.

సువర్చలతోపాటు సరస్వతీ నవ్వేసింది.

"వాడన్నట్టు బావ రేపు వస్తున్నారు. పార్టీ ఏర్పాటు చేస్తున్నాం. ఎలాగో రేపు ఆదివారం కాబట్టి కాస్త పెందరాళే వచ్చేయండి. మర్చిపోవద్దండోయ్" అని చెప్పేసి రేపు పార్టీకి కావలసిన సదుపాయ సేకరణ కోసం కాబోలు హడావిడిగా వెళ్ళిపోయింది సువర్చల.

సరస్వతి ఆరోజు పాఠమాపేసి ఆఫీసుకి బయలు దేరింది !

ఆఫీసులోకూడా పనిచెయ్య బుద్ధి పుట్టడం లేదు. మధుమూర్తితో ఏమని చెప్పాలి? తను అతన్ని పెళ్ళి చేసుకోలేదు. అందుకు తను నోచుకోలేదు. ఈమాటె అతనితో చెబుతే? అసలే అమాయకుడు. అతని కథ వింటె తన మనస్సు చివుక్కుమంది. ఆనాడు రాధ బాధించింది. ఈనాడు తను తట్టుకో లేదేమో అతను.

అంతమాత్రాన పెళ్ళికి వప్పుకుంటె ఇంతకంటె విపరీత పరిణామాలకు దారితీయవచ్చు తమ భావి జీవితం. కాబట్టి తను అతన్ని పెళ్ళిచేసుకోలేనని చెప్పాలని నిశ్చయించుకుంది.

ఆ సాయంత్రం కాస్త ముందుగా యింటి కొచ్చింది. అతను ఆమెకోసమే ఎదురు చూస్తున్నట్టు గుమ్మందగ్గర నిలబడ్డాడు. ఆమెవైపు ఆత్రంగా చూశాడు.

ఆమె ఆగింది. క్షణంసేపు అతనివంక చూచింది. తల దించుకుంది. నేలపై తనచూపు నిలిపి అంది—

"మిమ్మల్ని పెళ్ళి చేసుకునేపాటి అర్హత నాకు లేదు. నన్ను మర్చిపోండి" అతి కష్టంమీద ఆరెండు ముక్కలూ అనేసి తన గదిలోకి వెళ్ళిపోయింది. తలుపుమూసి గడియపెట్టింది. తలుపుమీదనే భారంగా జేరగిలపడింది.

—ఆ రాత్రంతా నిద్రపోని సరస్వతి తెల్లవారడం కూడా గమనించలేని పరిస్థితుల్లో వుండిపోయింది. ఇట్టే ఏడుగంటలయింది.తలుపుతీసి బయటకొచ్చింది.

అయాచితంగా ఆమె చూపు మధుమూర్తి గది వైపు నిలిచింది. తలుపులు తెరచి వున్నాయి. గదంతా బోసిపోయినట్టుంది! ఆమె మనస్సు చివుక్కుమంది !

"తెల్లవారుఝామునే గది ఖాళీచేసి వెళ్ళిపోయాడమ్మా. నీ కీ ఉత్తరం ఇవ్వమని చెప్పాడు" అని ఉత్తరం ఆమె కిచ్చింది అన్నపూర్ణమ్మగారు.

గబగబా గదిలోకి వెళ్ళి ఉత్తరం విప్పి చదివింది సరస్వతి.

'నా కెవరిమీదా కోపం లేదు. నే నిలా వెళ్ళిపోటానికి కారణం నేనే. నా కీ లోకంలో నమ్మలేని వస్తువూ నేనే! నాకు నేనే అర్ధంకాను సరస్వతీ! గాలి దురుసుకు ఊగిపోయే గడ్డిపరకను నేను! నీ మనసు నొప్పిస్తే క్షంతవ్యుడిని.'

'మధుమూర్తి'

మధుమూర్తి అమాయకంగా ఆమె ముందు కనుపించినట్టయింది. జాలిగా రెండు కన్నీటిబొట్లు రాల్చింది సరస్వతి.

గుమ్మందగ్గర నిలబడ్డ సువర్చల తనను పలుకరించేసరికి మళ్ళీ ఈలోకంలోకి వచ్చిపడిందిసరస్వతి. కాగితాన్నిచాచుకుంటూ లేని నవ్వుని తెచ్చిపెట్టుకుని—

"రండి. . . .ఎంతసేపయింది మీరు వచ్చి" అని ఆహ్వానించింది.

"నేను కూర్చోటానికి రాలేదు. అందరూ వచ్చారు. పార్టీ ప్రారంభించే వేళవుతూంది. మీరు త్వరగా తయారావుతే సంతోషిస్తాను. బావకి పంక్చువాలిటీ అంటే ప్రాణం. ఇంత లేటయితే ఏమైనా అనుకుంటారు. రండి మరి" అంటూ సరస్వతిని తొందర పెట్టింది సువర్చల.

పదినిమిషాల్లో తయారై సువర్చలతోపాటు పార్టీకి వెళ్ళింది సరస్వతి.

గుమ్మందగ్గరే సరస్వతిని చూచిన రాజేంద్ర ముఖం చిరునవ్వుతో వెలిగిపోయింది! అతను సూటులో చూడ ముచ్చటగా వున్నాడు.

"ఈయన బావ రాజేంద్ర—వీరు రాంబాబుకి పంతులమ్మగారు, సరస్వతీదేవి" అని ఇద్దరికీ పరిచయం చేసింది సువర్చల. (సశేషం)